WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:90
శనివారం,
07.12.2024

అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

- కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది
- తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

..మిగతా | 2 | లో

సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

..మిగతా | 2 | లో

గ్రూప్1 పరీక్షల రద్దు కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం

..మిగతా | 2 | లో

ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

- దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్..

| 2 | లో

- 15 రోజుల్లో 150 మంది మృత్యువాత
- చికిత్సలేక ఇళ్లలోనే చనిపోతున్న జనాలు

వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు

- అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం కేసీఆర్

వారధి స్టేట్ బ్యూరో :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారం దించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్న..

..మిగతా | 2 | లో

అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వారధి స్టేట్ బ్యూరో :

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిరదని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి

..మిగతా | 2 | లో

పట్నం నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించిన కోర్టు

- నేడు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలించనున్న పోలీసులు

..మిగతా | 2 | లో

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

- 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్

రాష్ట్రంలో అద్భుతంగా కాంగ్రెస్ పాలన

- ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వారధి స్టేట్ బ్యూరో :

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిరదన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం..

..మిగతా | 2 | లో

కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

- ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నిర్బంధాలా?
- నామ్మీద అక్కసుతో సచివాలయం గేట్లు కూడా తెరవడం లేదు : మాజీ మంత్రి కేటీఆర్

వారధి స్టేట్ బ్యూరో :

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహానీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్..

..మిగతా | 2 | లో

ఢిల్లీలో గాలి నాణ్యత కొద్దిగా బెటర్

– నిబంధనలతో మారుతున్న వాతావరణం

వారధి నేషనల్ బ్యూరో :

దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత మెరుగుపడింది. ఇటీవలే రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 500 మార్క్‌ను దాటింది. దీంతో కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్4 నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు కాస్త

..మిగతా | 2 | లో

మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా కాళిదాస్ కొలాంబ్కర్

వారధి నేషనల్ బ్యూరో :

బీజేపీ సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కొలాంబ్కర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. మహారాష్ట్ర రాజ్‌భవన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్కర్ ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలాంబ్కర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వత స్పీకర్‌ను, డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. కాగా మహా అసెంబ్లీ ఎన్ని..

..మిగతా | 2 | లో

ఇన్ని నిర్బంధాలు ఎందుకు?

రాష్ట్రంలో నియంతృత్వ పాలన : హరీశ్‌రావు

వారధి స్టేట్ బ్యూరో :

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండిరచారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ధ్వజమెత్తారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డ పై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని చెప్పారు. అదుపులోకి తీసుకున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



అరెస్టులతో భయపడా - పాడి కౌశిక్‌రెడ్డి

వారధి స్టేట్ బ్యూరో :

ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాని చెప్పారు. ఊపిరి ఉన్నంత వరకు హుజూరాబాద్ ప్రజల కోసం ప్రశ్నిస్తానన్నారు. ప్రజల ఇచ్చిన ఆరు గ్యారంటీల కోసం ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి జడ్జి బెయిల్ మంజూరు చేసిన అనంతరం అయన మీడియాతో మాట్లాడారు. గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కౌశిక్‌రెడ్డిని కొండాపూర్‌లోని తన నివాసంలో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నోటీసులు ఇచ్చి వదిలిపెట్టేందుకు అవకాశాలున్నా రాత్రి పొద్దుపోయే దాకా పీఎస్‌లోనే నిర్బంధించారు. రాత్రి 10.30 గంటలు దాటిన తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి అర్ధరాత్రి కొత్తపేటలోని న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచారు. వాదనలు విన్న జడ్జి.. రిమాండ్‌ను తిరస్కరించారు. రూ.5 వేలు జరిమాన, ఇద్దరి పూచీకత్తుతో కౌశిక్‌కు బెయిల్ మంజూరు చేశారు.

డిప్యూటీ సీఎంపై పొగడ్తలు – ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి ట్వీట్

వారధి న్యూస్,అమరావతి:

నిత్యం ట్విటర్‌లో చురుకుగా ఉండి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు దేశ, ప్రపంచ రాజకీయాలపై ట్వీట్ చేస్తున్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి తాజాగా మరో ట్వీట్ చేసి ఆసక్తి రేపాడు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనను పరోక్షంగా విమర్శిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై పొగడ్తల వర్షం కురిపించాడు. ఆంధ్రప్రదేశ్‌ను 'యంగ్ స్టేట్' గా పోలుస్తూ రాష్ట్రాన్ని 75 ఏళ్ల వయస్సుగల చంద్రబాబు నాయకత్వం ఇక అనవరసరమంటూ వ్యాఖ్యనించారు. పవన్‌కల్యాణ్‌కు జాతీయ స్థాయిలో ఉన్న పాపులారిటీ ,అతని వయసు దృష్ట్యా ఏపీకి నాయకత్వం వహించే సామర్థ్యం ఉందని తాను నమ్ముతున్నానని పేర్కొన్నారు.



2
శనివారం,
07.12.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

GENERAL NEWS జనరల్ న్యూస్

వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు

మొదటి పేజి తరువాయి

తమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడిరప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో అద్భుతంగా కాంగ్రెస్ పాలన

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

మొదటి పేజి తరువాయి

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టుకున్నారని చెప్పారు. నాలుగేండ్ల తర్వాత ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలో.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఉండాలో అక్కడికి పంపిస్తామన్నారు.

అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా కాళిదాస్ కొలంబ్‌కర్

మొదటి పేజి తరువాయి

కల్లో బీజేపీ, అజిత్‌పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్ షిండే శివసేనలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారాలు చేశారు. త్వరలో నూతన అసెంబ్లీ కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌ను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు.

అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్‌కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

ఢిల్లీలో గాలి నాణ్యత కొద్దిగా బెటర్

మొదటి పేజి తరువాయి

సత్ఫలితాలనిచ్చాయి. ప్రస్తుతం రాజధానిలో గాలి నాణ్యత చాలా వరకూ మెరుగుపడిరది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో గాలి నాణ్యత మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ఏక్యూఐ లెవల్స్ 183గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. చాందినీ చౌక్, ఐటీవో ప్రాంతాల్లో ఏక్యూఐ 183గా రికార్డైంది. ఓఖ్లా ఫేజ్ 2లో 168, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 159, పట్పర్‌గంజ్‌లో 195, ఆయా నగర్‌లో 115, లోధి రోడ్డులో 124, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 137గా ఏక్యూఐ నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 246, వాజీపూర్‌లో 208, ఆర్కే పురంలో 204, రోహిణిలో 217, పంజాబీ భాగ్‌లో 212, ముండ్కాలో 244తో పూర్ కేటగిరీలో ఏక్యూఐ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

ప్రస్తుతం ఢల్లీి ఎన్‌సీఆర్ పరిధిలో వాయుకాలుష్యం మెరుగుపడటంతో అంక్షలు సడలించారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేటప్టింది. కాలుష్యం మెరుగుపడటంతో జీఆర్ఏపీ 4 ఆంక్షల సడలింపునకు అనుమతి ఇచ్చింది. సుప్రీం అనుమతితో రాజధానిలో శుక్రవారం నుంచి పాఠశాలలు తెరచుకున్నాయి. ఢల్లీి ఎన్‌సీఆర్ ప్రాంతంలో పాఠశాలలను పునఃప్రారంభిస్తున్నట్లు ఢల్లీిప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

మొదటి పేజి తరువాయి

ప్రపంచ దేశాలు 'బ్లీడిరగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడిరది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది.కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడిరచారు. చైనా నుంచి శర వేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ 19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం

వారధి న్యూస్, హైదరాబాద్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్నివర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

మొదటి పేజి తరువాయి

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరపున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

గ్రూప్1 పరీక్షల రద్దు కుదరదు

మొదటి పేజి తరువాయి

గ్రూప్1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

.....

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేసీఆర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడిరచారు. సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించిన కోర్టు

మొదటి పేజి తరువాయి

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల దాడి కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. నరేందర్ రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం నరేందర్ రెడ్డిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆయన ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉన్నారు. అతనిని రేపు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలిస్తారు. రెండు రోజుల పాటు అక్కడ ప్రశ్నిస్తారు.

ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు రేవంత్ రెడ్డికి ఆహ్వానం

వారధి న్యూస్, హైదరాబాద్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు.ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుంభమేళాకు ఆహ్వానించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘమాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

రామవరం జామ మసీదులో పవిత్ర శుక్రవారం నమాజ్ సందర్భంగా పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా విభాగం కార్యదర్శితోపాటు పలువురు మాట్లాడుతూ పేదవారికి సేవ చేసే అవకాశం కలగడం అదృష్టం అని, ప్రతిఒక్కరూ ఇలా సేవ చేసే అవకాశం కలిగితే తప్పకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు మాజిద్ రబ్బానీ, షేక్ ఆలం, ముహమ్మద్ షమీం, హఫీజుద్దీన్, మసీదు అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమి ఓఆర్సి ని రద్దు చేయాలనీ ఫిర్యాదు

తెలంగాణ ప్రజాదర్బార్ ఇన్చార్జి మరియు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి. ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు వినతి.

వారధి న్యూస్, పెబ్బేరు: పెబ్బేర్ శ్రీశ్రీ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమిని (సంత స్థలం) కాపాడాలంటూ హైదరాబాద్ ప్రజావాణిలో శుక్రవారం ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. పెబ్బేరు వేణుగోపాల స్వామి ఆలయ భూమి సంత స్థలం సర్వే నెంబరు 392,405 లో 30.19 ఎకరాల ను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వారినుండి ఆలయ భూమిని (సంత స్థలాన్ని) కాపాడాలని పెబ్బేరు మున్సిపాలిటీ చెందే విధంగా చేయాలనీ ఆ భూమికి గత ప్రభుత్వం ఇచ్చిన ఓ ఆర్ సి ని రద్దు చేయాలని తెలంగాణా ప్రజా దర్బార్ ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి కి పెబ్బేరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు మరియు సంత పరిరక్షణ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

వారధి న్యూస్ , మహబూబ్ నగర్:

జడ్చర్ల నియోజకవర్గంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ కొంగరి శ్రీకాంత్ అడ్వకేట్ బిజెపి ఎస్సీ మోర్చా పాలమూరు జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మార్పీఎస్, బీసీ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షులు నాగరాజు గారు వచ్చి ముచ్చట ఉన్న అధ్యక్షులు జగదీష్ రాష్ట్ర కిషన్ మూర్చ నాయకులు బాలకిషన్ కిసాన్ మార్చా జిల్లా నాయకులు మురళి మండల అధ్యక్షులు రమేష్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీను బిజెపి సీనియర్ నాయకులు మధుగారు బిజెపి టౌన్ నాయకుడు మల్లేష్ దివాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భీంగరాజు బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ కళాకారుల సంఘం నాయకులు రాధా కిషన్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ నరసింహులు గారు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ అంబేద్కర్ ఫెలోషిప్
నేషనల్ అవార్డుకు సురేష్ ఎంపిక....

వారధి న్యూస్ ,గోదావరిఖని:

దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫెలోషిప్, నేషనల్ అవార్డుకు రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షులు , సమత ఫౌండేషన్ సభ్యుడు ముడిమడుగుల సురేష్ ఎంపికయ్యారు. డిసెంబర్ 8న. దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్, డాక్టర్ జై సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎఐటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో
అంబేద్కర్ నివాళులు

వారధిన్యూస్,గోదావరిఖని:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ త్రీ ఏరియా లోని సెంటినరీ కాలనీ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కమిటీ సమావేశం ఆర్జీ త్రీ బ్రాంచి ఆఫీస్ (కే.ఎల్. మహేంద్ర భవన్) లో ఏర్పాటు చేసిన సందర్భంగా, అంబేద్కర్ చిత్ర పటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజు కుమార్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, కే.సారయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్యతో పాటు కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

సామాజిక న్యాయం కోసం సమసమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసి, కుల రహిత సమాజం కోసం త్యాగాలు చేసిన మహానుభావుడు భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భారతరత్న భారత రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా భారతరత్ అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే మన భారతదేశం సమైక్యతతో సమగ్రతతో అభివృద్ధి పథంలోకి నడుస్తున్నదని కానీ కొంతమంది కుహనావాదులు భారత రాజ్యాంగంలోని సెక్యులరిజం లాంటి పదాలను తొలగించాలని కుట్ర పన్నుతున్నారని దానిని ప్రతి భారత పౌరుడు తిప్పికొట్టాలని అంబేద్కర్ జ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారానే భారతదేశానికి దశ దిశ నిర్దేశకత్వం జరుగుతున్నదని విభిన్న జాతులు విభిన్న మతాలు విభిన్న కులాలు విభిన్న సంప్రదాయాలు భారతదేశ సమైక్యంగా సౌభ్రాతృత్వంతో సోదర భావంతో జీవిస్తున్నారంటే కేవలం భారతరత్న అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లనే సాధ్యపడుతున్నదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నాలుగు స్తంభాలైనటువంటి సమానత్వం సౌభ్రాతృత్వం స్వేచ్ఛ న్యాయము అనే అంశాలు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని భారత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు లబ్ధిదారులకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 215మంది లబ్ధిదారులు రూ.2.15కోట్ల విలువచేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, అదేవిధంగా 110మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ కుంచి మంజూరైన రూ.40.50లక్షల విలువ చేసే చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని ఆడపిల్లలకు వివాహం చేయడం భారంగా మారుతున్న ప్రస్తుత రోజుల్లో ఈ పథకం తల్లిదండ్రులకు ధైర్యాన్ని అందిస్తుందన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు తులం బంగారం పాత, కొత్త లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితిలో వైద్యం చేయించుకున్నతర్వాత అందించే సిఎం రిలీఫ్ ఫండ్ పరిమితిని ఎత్తివేసి పూర్తిస్థాయిలో చేసిన ఖర్చును అందించాలని కోరారు. కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ అదేవిధంగా సిఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులో సాంకేతిక సమస్యల వల్ల చాలా జాప్యం జరుగుతోందని దీని అధిగమించే చర్యలకు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ఆస్పత్రి యాజమాన్యాలు పూనుకువాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ ధర్మరాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు లబ్ధిదారులకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 215మంది లబ్ధిదారులు రూ.2.15కోట్ల విలువచేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, అదేవిధంగా 110మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ కుంచి మంజూరైన రూ.40.50లక్షల విలువ చేసే చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని ఆడపిల్లలకు వివాహం చేయడం భారంగా మారుతున్న ప్రస్తుత రోజుల్లో ఈ పథకం తల్లిదండ్రులకు ధైర్యాన్ని అందిస్తుందన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు తులం బంగారం పాత, కొత్త లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితిలో వైద్యం చేయించుకున్నతర్వాత అందించే సిఎం రిలీఫ్ ఫండ్ పరిమితిని ఎత్తివేసి పూర్తిస్థాయిలో చేసిన ఖర్చును అందించాలని కోరారు. కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ అదేవిధంగా సిఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులో సాంకేతిక సమస్యల వల్ల చాలా జాప్యం జరుగుతోందని దీని అధిగమించే చర్యలకు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ఆస్పత్రి యాజమాన్యాలు పూనుకువాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ ధర్మరాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరాస్మరణీయం

- అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజాప్రభుత్వం పనిచేస్తుంది
- మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం.
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి □□ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి అనంతరం మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు, సామాజిక అసమానతలు రూపుమాపేందుకు తన జీవితాంతం పోరాడారని తెలిపారు,దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ గారి పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందని అన్నారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ కులసంఘ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

4
శనివారం,
07.12.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

ఘనంగా గాదెల రత్న ప్రభాకర్‌రెడ్డి 5వ వర్ధంతి

- గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

వారధి న్యూస్, కొల్లాపూర్ :

కొల్లాపూర్ మండల కేంద్రంలో చిన్నారి వికలాంగులకు గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రస్టు అధ్యక్షురాలు గాదెల సుధారాణి ట్రై సైకిళ్లు అందజేశారు. నాయకులు గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారి వికలాంగులు 12 మందికి చారిటబుల్ ట్రస్ట్ నుండి ట్రై సైకిల్ అందజేసినట్లు మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి తెలిపారు. గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి స్మారకర్థం ప్రతి సంవత్సరం తన వంతు పేదలకు సాయం చేస్తున్నట్లు సుధారాణి తెలిపారు. అనంతరం పట్టణంలో జంగాల కాలనీ కి చెందిన విద్యార్థిని ఉన్నత చదువులకై కావాల్సిన ఖర్చులను చారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇమ్మానుయల్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు కలమంద శ్రీను, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 14న లోక్ అదాలత్

లోక్ అదాలత్ పై సన్నాహక సమావేశం నిర్వహించిన స్థానిక జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న గుంటి

వారధి న్యూస్, కొల్లాపూర్ :

ఈనెల 14వ తేదీన కొల్లాపూర్ కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్ పై కొల్లాపూర్ బార్ అసోసియేషన్, పోలీసు అధికారులతో శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న గుంటి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన న్యాయవాదులు, పోలీసు అధికారులను ఉద్దేశించి న్యాయ మూర్తి జ్యోత్స్న గుంటి మాట్లాడుతూ..... ఈ నెలలో 14వ తేదీన నిర్వహింపబడు జాతీయ లోక్ అదాలత్ కు అందరూ సహకరించి జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించాలని, అదే విధంగా మార్నింగ్ కోర్టులో పెండింగులో ఉన్న కేసులను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సదస్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నె శ్రీహరి, భుజాల భాస్కర్ రెడ్డి, వి. ఉపేందర్, పి. నాగరాజు, లోక్ అదాలత్ సభ్యులు ఆర్. కురుమూర్తి, కే. మోహన్ లాల్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ యన్. నిరంజన్, యన్. రామ లక్ష్మమ్మ, పానుగంటి బాలస్వామి, న్యాయవాది పి. నాగరాజు, కొల్లాపూర్ యస్.ఐ. ఆర్. హృషికేశ్ , పెద్ద కొత్తపల్లి యస్.ఐ. సతీష్ , కోడేరు యస్.ఐ. గోకారీ, కోర్టు కానిస్టేబుల్స్ రాములు, రాముడు, మంగ్లా, లోక్ అదాలత్ ఇంఛార్జి భోగ హరికృష్ణ, కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్' క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు.శుక్రవారం సీఎం కప్ పోటీల సన్నద్ధతపై జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. జిల్లా స్థాయి విజేతలకు ఈ నెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్‌కి సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామీణ స్థాయి క్రీడలను బలోపేతం చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారన్నారు. గ్రామ, మండల స్థాయి క్రీడలను తప్పనిసరిగా క్రీడా మైదానాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు. క్రీడల నిర్వహణాకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే వెసులుబాటును కల్పించాలని డిఈఓకు సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలను నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ లలో నిర్వహించే ఆయా క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ కమిషనర్లతో చేయించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిల్లో 36 క్రీడా అంశాల్లో పోటీలు ఉంటాయని డీవైఎస్‌వో సీతారాం నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో రమేష్ కుమార్ జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్ నాగర్ కర్నూల్ మునిసిపల్ కమిషనర్ నరేష్ కుమార్, పాఠశాల క్రీడల నిర్వహణ కార్యదర్శి పాండు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ అమరేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.

శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు, మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని జిల్లా కలెక్టర్ కొనియాడారు. అంబేద్కర్ సూచించిన బోధనలు, ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, డిపిఓ రామ్మోహన్రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్ చిన్నకిష్టయ్య, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

- కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- గురువును మించిన దైవం లేరు.
- సిహెచ్ శ్రీనివాస్ టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు

వారధిన్యూస్, మహబూబాబాద్ ప్రతినిధి:

ప్రతి విద్యార్థి లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, దానిని చేరుకోవడానికి అంకితభావంతో కృషి చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. కురవి మండలకేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో జరిగిన స్వయంపాలనదినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ..కార్యక్రమంలో బాగంగా *46 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు విద్యార్థులందరూ వారికి ఇచ్చిన ఉపాధ్యాయ పోస్టు చాలా చక్కగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలోసిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గురువును మించిన దైవం లేరని, మనం ఏ..రంగంలో విజయం సాధించినా ప్రతి రంగంలోను మనను ముందుకు నడిపే శక్తి గురువు మాత్రమే అన్నారు. కాలం అత్యంత విలువైనదని, ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.పదవతరగతి పరీక్ష పలితాల్లో మంచి గ్రేడ్ సాదించిన విద్యార్థులకు తన సోదరుడు స్వర్గీయ భాస్కర్ పేరిట మంచి బహుమతులు అందజేస్తానని సిహెచ్ శ్రీనివాస్ ప్రకటించారు. స్వయంపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా బి రోజా, కరస్పాండెంట్ దడిగల మణికంఠ, డీఈవోగా అంజి, ఎంఈఓగా బి మౌనిక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అల్వాల కార్తీక్, కరస్పాండెంట్ అల్వాల ఉమా, ఉపాధ్యాయులు వెంకన్న, జ్యోతి, నవ్య, లక్ష్మి, స్వప్న, రేణుక, మనిషా, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు

– రాష్ట్ర ఎంఆర్పీఎస్ నాయకులు

వారధి న్యూస్, పాపన్నపేట:

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పాపన్నపేట మండలం నాగ్సంపల్లి గ్రామంలో రాష్ట్ర ఎంఆర్పీఎస్ నాయకులు ఘనంగా ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంఆర్పీఎస్ నాయకులు దండోళ్ల సామెల్ మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ మన రాజ్యాంగ రచనలో ఎంతో విశిష్టమైన పాత్ర పోషించారని, భవిష్యత్తుణ్ణి తను ఎంతో దూర దృష్టితో చూసి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరగకుండా స్వేచ్ఛ సమానత్వం న్యాయం సౌభ్రమత్వంతో కూడిన సమాజ స్థాపనే ధ్యేయంగా రాజ్యాంగం లో తగిన రిజర్వేషన్ నికల్పించారన్నారు. భారత దేశ చరిత్రలో ఓకే కొత్త చరిత్రను సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎల్ మానియా, ఏసేపు సూర్య సింహా, దినకర్, బాబు, రాజకుమార్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వారధి న్యూస్, ఆత్మకూర్ :

ఆత్మకూర్ ,అమరచింత పట్టణ మండల కేంద్రాలలో కేంద్రాలలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అమరచింతలో...

అమరచింత పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం నందు మండల పరిధిలోని మంజూరైన షాది ముబారక్ ,కళ్యాణ్ లక్ష్మి 53 చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ వైస్ చైర్మన్ గోపి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సింగంపేటలో.. అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహులు గౌడ్, బోయ బాలయ్య, రఫిక్, వెంకట్ నరసింహారావు, రంగన్న, వడ్డే వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నర్మద, గ్రామ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో.. ఆత్మకూరు పట్టణంలోని గొల్ల కురువలు ప్రతి సంవత్సరం నిర్వహించే ఎల్లమ్మ దేవత స్థలాన్ని కబ్జాకు గురైనట్లు కురవ గొల్ల కులస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆట్టి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వోకు ఫోన్ ద్వారా ఇట్టి భూమిని సర్వేనెంబర్ 421లో 15 గజాల భూమి సంబంధించి సర్వే చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని కోరారు.

గుంటిపల్లిలో మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ ఎమ్మెల్యే చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కె నాగరాజు గౌడ్ ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

5
శనివారం,
07.12.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

GENERAL NEWS జనరల్ న్యూస్

మున్సిపల్ పారిశ్యుద్ధ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:

పురపాలక సంఘ కార్యాలయము లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గార్లపాటి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రజా పాలనా విజయోత్సవ కార్యక్రమము లో భాగంగా పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సిబ్బందికి సన్మానం చేశారు. ఈకార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు మరియు హెల్త్ సిబ్బంది,పురపాలక సంఘ సిబ్బందిపాల్గొన్నారు.

కొల్లాపూర్ పీజీ కళాశాలలో
అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

వారధి న్యూస్, కొల్లాపూర్ :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ సెంటర్ లో శుక్రవారం బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ.... కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచం ఎల్లలు దాటిన మహోన్నత మూర్తి భారతరత్న ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు . 68వ వర్ధంతి సందర్భంగా కొల్లాపూర్ పీజీ కళాశాలలో డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్ ,నితీష్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధనే
అంబేద్కర్ కు నిజమైన నివాళి

- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ.

వారధి న్యూస్,ఆత్మకూరు :

అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ భవనంలో KVPS మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసిన అనంతరం జాన్ వెస్లీ ప్రసంగిస్తూ. ప్రభుత్వ రంగంలో ప్రస్తుతం కొనసాగుతున్నరిజర్వేషన్లు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై దమనకాండ తీవ్రంగా కొనసాగుతున్న అవి నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వ పూర్తిగావిఫలం చెందిందని ఆయన దుయ్యబట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బందు పథకంలో భాగంగా దళితు కుటుంబానికి 10 లక్షల ఇస్తానన్న హామీ కొంతమందికి దక్కిందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల దళిత బందు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో ఉన్న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ పరిసరాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ పట్ల సుప్రీం తీర్పు అమలు అయ్యే విదంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో వర్గీకరణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నోఏండ్లు గా పెండింగ్లో ఉన్న ఎస్సీల లోన్లను వెంటనే గ్రౌండింగ్ పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళితులకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేకంగా 2000 ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు... సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలను చెల్లించాలని అన్నారు. వెంటనే చెల్లించాలన్నారు బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను తుంగలో తొక్కే విధంగా చూస్తున్నదని. రిజర్వేషన్లను తొలగించే ఆలోచన విరమించుకోవాలని హితవు పలికారు. సోషలిజం అనే పదాన్ని రాజ్యాంగం నుంచి తొలగించాలని ఇటీవల ఓ వ్యక్తి చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు. ఏదో రూపంలో రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రాలను బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్.మండల ప్రధాన కార్యదర్శి SC అరుణ్ కుమార్. అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ఎస్ గోపి. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్. టీఎస్ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు S.అజయ్. రైతు సంఘం జిల్లా కోశాధికారి. వెంకటేష్. సిఐటియు జిల్లా నాయకులు A.బుచ్చన్న. రంగన్న నిశాంత్. టైలర్ కురుమన్న తదితరులు పాల్గొన్నారు .

ప్రభుత్వం దళితులకు నష్టం చేస్తే సీఎంను కమిషన్ ముందు నిలబెడతా...

- ప్రభుత్వం దళితుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి.
- నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్

వారధి న్యూస్, గోదావరిఖని :

తెలంగాణ రాష్ట్రంలో దళితుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆర్థికవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగించాలని, అందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రభుత్వానికి సూచన చేశారు. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ. వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీలు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అవసరమైతే కమిషన్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రిని నిలుచోపెడతా అని అన్నారు. 48 నెలలుగా రుణాలకు సంబంధించిన సబ్సిడీలు పడక, లబ్ధిదారుల సిబిల్ నష్టపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో దళితుల ఆర్థిక అసమానతల గురించి, నివేదికలు తయారు చేస్తున్నామని, దళితులకు ఏ కష్టమొచ్చిన సహించేది లేదన్నారు. వారి ఆర్థిక పురోగతి కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రభుత్వపరంగా వాటిని దళిత వర్గాలకు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వాలు దళిత వర్గాలకు సబ్సిడీలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సాధించేది లేదన్నారు తక్షణమే వారి ఆర్థిక పురోగతి కోసం వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం దళిత వర్గాలకు అండగా ఉండాలన్నారు. ప్రధానమంత్రి మోడీ దశ వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు అని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ... దళిత వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. విషయములో అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం శ్రమించారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వెల్లడించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకునే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం, ఉద్యమ నేత కేసిఆర్ పోరాటం చేశారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బి ఆర్ ఎస్ పార్టీ కూడా దేశంలోనే ఏ ప్రభుత్వము సాహసించని విధంగా, హైదరాబాదు నడిఓడ్డున 125 ఫీట్ల విగ్రహం ఏర్పాటుతోపాటు సచివాలయానికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం పేరు పెట్టడం గొప్ప విషయం అన్నారు, వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, పోచం, బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,, బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారం శ్రీనివాస్ కొప్పుల శంకర్ గట్ల రమేష్, మాలెం మధు, ఏఐటీయూసీ నాయకులు రాజయ్య, కరీం, శనిగారపు చంద్రశేఖర్, మద్దెల దినేష్, ఎంఏ గౌస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మ కాయలు ఏడుకొండలు కంది చంద్రయ్య, స్వరాజ్యం, కార్పొరేటర్లు ముస్తఫా, కుమ్మరి శ్రీనివాస్ , గాదం విజయనంద్, కృష్ణవేణి, రజిత, మాదిగ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్లు, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుష్, పోగుల రంగయ్య, ఎండి నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఎన్టిపిసి సందర్శించిన ఎన్టిపిసి
డైరెక్టర్ ఆపరేషన్స్ రవీంద్ర కుమార్

వారధి న్యూస్ , గోదావరిఖని :

రామగుండం ఎన్టిపిసి ప్లాంట్,తెలంగాణ ప్లాంట్ లో ఎన్టిపిసి డైరెక్టర్ ఆపరేషన్స్ రవీంద్ర కుమార్ పర్యటించారు.తెలంగాణ కోల్ భవన్ ప్రారంభోత్సవంతో పర్యటన లో భాగంగా , 40 ఏళ్ల రామగుండం చరిత్రను వివరించే హెరిటేజ్ సెంటర్, రామగుండం& తెలంగాణను సాంకేతికతలు. అనంతరం డైరెక్టర్ (ఆపరేషన్స్)తో యువ ఎగ్జిక్యూటివ్స్, యూనియన్స్, అసోసియేషన్స్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఇంటరాక్షన్ మీటింగ్ నిర్వహించబడింది. పరస్పర చర్య సమయంలో అతను ఎన్టిపిసి యొక్క విజయాలను అలాగే కృత్రిమ మేధస్సు వినియోగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామగుండం& తెలంగాణ కేదార్ రంజన్ పాండు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓ ఎస్ ఏకే.మనోహర్, దక్షిణ ప్రాంతానికి చెందిన ఇతర ప్రముఖులు, జనరల్ మేనేజర్లు ఇతర విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

వారధి న్యూస్, కొల్లాపూర్ :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని సింగోటం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శుక్రవారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, సాయంత్రం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ.... డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల వల్ల అభివృద్ధి సాధ్యం అని పేర్కొనడం వల్ల తెలంగాణ రాష్ట్రం కె.సి.ఆర్ పోరాటం వల్ల సిద్ధించిందని అన్నారు. అంబేద్కర్ న్యాయ శాస్త్రంలో గొప్ప పండితులు అని, గొప్ప పరిపాలన ధక్షుడు, రచయిత , ఆయనొక బహుముఖ ప్రజ్ఞావంతులు అని వారు గుర్తు చేశారు. దేశ భవితకు ఆయన ఆలోచనలు, వారి నిర్ణయాలు నేటికీ మూలాధారమని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో , వారి ఆశయ సాధనలో భాగస్వామ్యం వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. అంబేద్కర్ మన దేశ కీర్తి అని, వారి జీవితాన్ని, వారి ఆశయాలను భవిష్యత్ తరాలకు బోధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, చిన్నారులు, ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

వారధి న్యూస్, కొల్లాపూర్ :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కొల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి కొల్లాపూర్ డివిజన్ ఆర్డిఓ, బన్సీలాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మహముదా బేగం మున్సిపల్ కౌన్సిలర్లు మేకల శిరీష కిరణ్ యాదవ్ ఎండి నయూం జర్నలిస్టులు ఉద్యోగ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ఎస్సీవర్గీకరణ పోరాట సమితి నాయకులు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా సత్కరించి జోహార్లు అర్పించారు . మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల రామదాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఆర్డీవో భన్సి లాల్ మాట్లాడుతూ... మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో జన్మించడం మన అందరి అదృష్టం దేశంలో కులం ఉన్నంతకాలం అంటరానితనం ,అణచివేతలు కొనసాగుతాయని తెలిపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో రాజ్యాధికార వాదాన్ని 1918లో మొదలు పెట్టారని గుర్తు చేశారు. ఈ దేశంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీలు చదువుకొని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ముందు ఉన్నారంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారానే అని కొనియాడుతూ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి ముస్తాక్ పాషా , అవుట రాజశేఖర్, నాయకులు కేశవులు, చిన్న మద్దెల కురుమయ్య, గడవండ్ల శ్రీనివాసులు, ఇందిరా కాలనీ నాయకులు బిజ్జ రమేష్ , మోజర్ల గోపాల్ ,కర్నె రామకృష్ణ, మొట్టెశివ, అంబేద్కర్ కాలనీ నాయకులు, మాల చైతన్య సమితి మండల అధ్యక్షులు బిజ్జ సురేందర్ , మాణిక్యాల కేశవులు ,బాపనపల్లి సందీప్, కర్ని మల్లేష్, కర్ని శివయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సత్యం, గిరిజన సంఘం నాయకులు గోవిందు, యాదవ సంఘం నాయకులు కృష్ణ కుమార్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

6
శనివారం,
07.12.2024

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

Public Voice స్పందన

నాడు వారు...నేడు వీరు ప్రశ్నిస్తే ఎదురుదాడులు

రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారంలోకి రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించుకుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ`2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నామని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్థించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను పదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ ఫ్లలె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయడానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది. రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే. భారత ప్రజాస్వామ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనకు పార్లమెంట్ 'హైజాకింగే' నిజమైన కారణమైతే అందుకు ఎవరిని నిందించాలో అందరికీ తెలిసిందే.

విమానయానంలో దూసుకుపోతున్న భారత్

అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం 2024 డిసెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన స్థిరమైన విమాన ప్రయాణాన్ని నిర్ధారించడంలో విమానయాన సంస్థల పాత్రను నొక్కి చెబుతూ, ప్రజల సంస్కృతులను అనుసంధానించడంలో పౌర విమానయానం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

విమానయానంలో భారత్ :

విమానయానంలో భారతదేశం వృద్ధిపథంతో దూసుకుపోతూ యుఎస్ఎ, చైనా తరువాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్గా మారింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగంలో సులభతర వాణిజ్యాన్ని ఆపాదించడానికి ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం 1934 స్థానంలో భారతీయ వాయుయాన్ విధాన్ 2024 బిల్లును గురువారం పార్లమెంటు ఆమోదించింది. గురువారం రాజ్యసభలో వాయిస్ ఓటింగ్ ద్వారా ఈ బిల్లు ఆమోదం పొందింది. ఆగస్టులో జరిగిన గత సమావేశాల్లో దీనికి లోక్ సభ ఆమోదం తెలిపింది. భారత పైలట్లలో 15% మంది మహిళలు ఉన్నారు. ఇది ప్రపంచ సగటు 5% కంటే గణనీయంగా ఎక్కువ. విమానయాన వృద్ధిని పెంపొందించడానికి ప్రభుత్వ నిబద్ధత తోడై అనేక వ్యూహాత్మక కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. ప్రతి ఒక్కటి పరిశ్రమను శక్తివంతం చేయడానికి దాని పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడానికి రూపొందించబడ్డాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రాంతీయ కనెక్టివిటీ, సుస్థిరత ప్రయత్నాల్లో గణనీయమైన పురోగతితో భారత విమానయాన రంగం పరివర్తన మార్గంలో ఉంది. భారత విమానయాన పరిశ్రమ గత పదేళ్లలో గణనీయమైన వృద్ధిని చవిచూసింది. దేశంలో విమానాశ్రయాల సంఖ్య 2014 లో 74 నుండి 2024 నాటికి 157 కు పెరిగాయి. 2047 నాటికి ఈ సంఖ్యను 350 నుండి 400 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత దశాబ్దంలో దేశీయ విమాన ప్రయాణీకులు రెట్టింపు అయ్యారు. భారతీయ విమానయాన సంస్థలు తమ విమానాలను గణనీయంగా విస్తరించాయి. భారతీయ విమానాశ్రయాలలో నిర్వహించే మొత్తం విమాన ప్రయాణీకులలో 15 శాతం పెరుగుదలతో 2024 ఆర్థిక సంవత్సరంలో 37.6 కోట్లకు చేరుకుంది. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో ఒకటిగా నిలిచింది. విమానయానంలో భారతదేశం వృద్ధిపథంతో దూసుకుపోతూ యుఎస్ఎ, చైనా తరువాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్గా మారింది.

అలహాబాద్ నుండి... 1911లో అలహాబాద్ నుండి నైని వరకు మొదటి వాణిజ్య విమానాన్ని ప్రారంభించడంతో భారతదేశంలో పౌర విమానయానం ప్రారంభం అయింది. జె ఆర్ డి టాటా నేతృత్వంల, టాటా ఎయిర్‌లైన్స్ (ప్రస్తుతం ఎయిర్ ఇండియా) 1932లో కార్యకలాపాలను ప్రారంభించింది. ఇది షెడ్యూల్ చేయబడిన విమాన సేవల ప్రారంభానికి గుర్తుగా ఉంది. ప్రారంభంలో ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి నగరాలకు సేవలందించింది. భారతదేశం మార్చి 30, 1947న అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థలో సభ్యత్వం పొందింది. స్వాతంత్ర్యానంతరం గణనీయమైన ప్రభుత్వ ప్రమేయాన్ని చూసింది. ఇది విమానయాన సంస్థల జాతీయీకరణకు ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఏర్పాటుకు దారితీసింది. 1990వ దశకం ప్రారంభంలో భారత దేశ విమానయాన రంగంపై నియంత్రణ సడలింపుతో గణనీయమైన మలుపు తిరిగింది. 1994 ఎయిర్ కార్పొరేషన్స్ (బదిలీ ఆఫ్ అండర్‌టేకింగ్స్ అండ్ రిపీల్) చట్టం జెట్ ఎయిర్‌వేస్, ఎయిర్ సహారా వంటి ప్రైవేట్ ప్లేయర్‌లకు విమానయాన మార్కెట్లోకి ప్రవేశించడానికి మార్గం సుగమం చేసింది. 2000వ దశకం ప్రారంభంలో ఎయిర్ డెక్కన్, స్పైస్‌జెట్, ఇండిగో వంటి తక్కువధర క్యారియర్‌ల ఆవిర్భావంతో పరివర్తన కాలాన్ని చూసింది. ఇది విమాన ప్రయాణాన్ని ప్రజాస్వామ్యబద్ధం చేసింది. ఇది విస్తృత శ్రేణి ప్రయాణికులకు మరింత అందుబాటులోకి తెచ్చింది. ఇది ప్రపంచంలోని మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా భారతదేశం ఎదగడానికి కారణమయ్యింది. భారత విమానయానంలో ఒక కీలకమైన ఘట్టం సరళా థక్రాల్ ద్వారా గుర్తించబడింది. 1914లో జన్మించిన ఆమె 1936లో 21 ఏళ్ల వయసులో ఏవియేషన్ పైలట్ లైసెన్స్‌ని సంపాదించి విమానాన్ని నడిపిన, పైలట్ లైసెన్స్ పొందిన మొదటి మహిళ.

ప్రభుత్వ చొరవ: 16 లో ప్రారంభించిన ప్రాంతీయ కనెక్టివిటీ పథకం ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ (ఆర్సిఎస్ ఉడాన్) అటువంటి చొరవలలో ఒకటి. ఇది ప్రస్తుతం ఉన్న ఎయిర్పోర్ట్లను, విమానాశ్రయాల పునరుద్ధరణ ద్వారా దేశంలోని సేవలందించని, తక్కువ సేవలందించిన విమానాశ్రయాలకు కనెక్టివిటీని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పదేళ్ల కార్యాచరణ ప్రణాళికతో భారతీయులందరికీ విమాన ప్రయాణానికి సమాన ప్రాప్యతను కల్పించాలని ఉడాన్ భావిస్తోంది. గత ఏడు సం.లలో నాలుగు కొత్త, విజయవంతమైన విమానయాన సంస్థలు వచ్చినందున ఆర్సిఎస్ ఉడాన్ పౌర విమానయాన పరిశ్రమ వృద్ధికి దోహదం చేస్తోంది. ఈ పథకం విమానయాన ఆపరేటర్లకు కార్యకలాపాలను ప్రారంభించడానికి స్థిరమైన వ్యాపార నమూనాను అభివృద్ధి చేయడానికి సహాయపడింది. ఇది చిన్న ప్రాంతీయ విమానయాన సంస్థలకు వారి వ్యాపారాలను విస్తరించడానికి అవకాశాలను అందిస్తోంది. వారి విజయవంతమైన నిర్వహణ విమానయాన వ్యాపారానికి అనుకూలమైన స్నేహపూర్వక పర్యావరణ వ్యవస్థను సృష్టించింది. ఆగస్టు 31, 2024 నాటికి ఆర్సీఎస్ ఉడాన్ పురోగతిని చూస్తే 13 హెలిపోర్టులు, 2 వాటర్ ఏరోడ్రోమ్లతో సహా 86 విమానాశ్రయాలను కలుపుతూ 583 ఆర్సిఎస్ మార్గాలు ఇప్పటివరకు కార్యకలాపాలను ప్రారంభించాయి. 1.43 కోట్ల మందికి పైగా ప్రయాణికులు ఈ పథకం ప్రయోజనాలను పొందారు. ఉడాన్ పథకం కింద ఇప్పటివరకు 2.8 లక్షలకు పైగా విమానాలు నడిచాయి. ఈ పథకం కింద దేశంలోని విమానాశ్రయాల అభివృద్ధికి రూ.4500 కోట్లు కేటాయించగా, అందులో రూ.3751 కోట్లు ప్రారంభం నుంచి వినియోగించారు.

నికర జీరో కార్బన్ ఉద్గారాలు: భారతీయ విమానాశ్రయాల కార్బన్ అకౌంటింగ్ అండ్ రిపోర్టింగ్ ఫ్రేమ్వర్క్ను ప్రామాణికం చేయడం ద్వారా కార్బన్ తటస్థత దేశంలోని విమానాశ్రయాలలో నికర జీరో కార్బన్ ఉద్గారాలను సాధించడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఓసిఎ) చొరవ తీసుకుంది. ఇందుకోసం ఆయా విమానాశ్రయాల్లో కర్బన ఉద్గారాలను మ్యాప్ చేయాలని, దశలవారీగా కార్బన్ న్యూట్రాలిటీ, నెట్ జీరో ఎమిషన్ దిశగా పని చేయాలని విమానాశ్రయ ఆపరేటర్లకు సూచించారు. కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల డెవలపర్లు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, వారి అభివృద్ధి ప్రణాళికలలో కార్బన్ తటస్థత నికర సున్నా ఉద్గారాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఎంఓసిఎ ప్రోత్సహిస్తోంది. జూలై 25, 2024 నాటికి 2014 నుండి 12 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు నిర్మించబడ్డాయి. 2014 నుండి 48 విమానాశ్రయాలు ,ఎయిర్ స్ట్రిప్ లను ఎఎఐ నిర్మించింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి విమానాశ్రయాలు లెవల్ 4+ తో పాటు ఉన్నత విమానాశ్రయాల అంతర్జాతీయ మండలి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎసిఐ) గుర్తింపును సాధించి కార్బన్ న్యూట్రల్ గా మారాయి. ఎఎఐ తో సహా విమానాశ్రయ ఆపరేటర్లు విమానాశ్రయాలలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి గ్రీన్ పునరుత్పాదక శక్తి ఉత్పత్తి, స్వీయ వినియోగం కోసం వివిధ ప్రదేశాలు, విమానాశ్రయాలలో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. దీనికి తోడు కొన్ని విమానాశ్రయాలు ఓపెన్ యాక్సెస్ ద్వారా గ్రీన్ ఎనర్జీని కొనుగోలు చేస్తున్నాయి. ఆర్సిఎస్ ఉడాన్ వంటి కార్యక్రమాల విజయం విమాన ప్రయాణానికి ప్రాప్యతను పెంచింది. వెనుకబడిన ప్రాంతాలలో ఆర్థిక వృద్ధిని, కనెక్టివిటీని ప్రోత్సహించింది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతో, గ్లోబల్ ఏవియేషన్ హబ్ గా భారత్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ రంగం కార్బన్ న్యూట్రల్ విమానాశ్రయాలు, సౌర శక్తి దత్తత వంటి హరిత పద్ధతులను అవలంబిస్తున్నందున భారతదేశంలో విమానయాన భవిష్యత్తు నిరంతర వృద్ధిని మాత్రమే కాకుండా సుస్థిరతకు నిబద్ధతను కూడా హామీ ఇస్తుంది. దేశానికి పర్యావరణానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను నిర్ధారిస్తుంది. పెరుగుతున్న డిమాండ్‌తో విమానాశ్రయాల ఆధునీకరణ, ఎయిర్‌క్రాఫ్ట్ టెక్నాలజీ, డిజిటలైజేషన్‌లో పురోగతి, భద్రత, సామర్థ్యం ప్రయాణికుల అనుభవంతో సహా ఫ్లయింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది.



జనక మోహన రావు దుంగ
ఫోన్ 8247045230

సంక్రాంతికి సన్నబియ్యం ఇచ్చేనా?

తెలంగాణలో సన్నబియ్యం ఆశలు సన్నగిల్లి నట్టేనా? సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ ప్రకటనలకు అనుగుణంగా పని మాత్రం కావడం లేదని సమాచారం. సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాలశాఖ కనీస చర్యలు కూడా ప్రారంభించలేదని తెలుస్తున్నది. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యం పంపిణీకి మరో నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. కానీ ఇప్పటివరకు సన్న బియ్యం అస్సలే సేకరించలేదు. మరో ఆరు నెలలకు అవసరమైన దొడ్డు బియ్యం సేకరణ కోసం అధికారులు మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పట్లో సన్న బియ్యం పంపిణీ లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. న్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ పెద్దల ఆలోచన బెడిసికొట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. సన్న ధాన్యానికి బోనస్ ఇస్తున్నందున అధిక విస్తీర్ణంలో సన్నాలు సాగవుతాయని, వాటి ద్వారా సన్న బియ్యం ఇవ్వొచ్చని ఆలోచించినట్టు తెలుస్తున్నది. ఇందుకు విరుద్ధంగా పౌరసరఫరాల సంస్థకు సన్నాలు రాకపోవడంపై అధికారుల్లో అంతర్మథనం మొదలైంది. వాస్తవానికి సన్న బియ్యం పంపిణీకి ఏటా 24లక్షల టన్నుల బియ్యం, 36లక్షల టన్నుల ధాన్యం అవసరం. కానీ ఇప్పటివరకు సివిల్ సైప్లె సంస్థ 10 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. ఇంకో 5లక్షల టన్నులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన మరో 20 లక్షల టన్నుల ధాన్యం తక్కువ పడుతున్నది. ఇంత భారీస్థాయిలో సన్న బియ్యాన్ని బయట కొనుగోలు చేసి పంపిణీ చేస్తే సివిల్ సైప్లెపై భారీ ఆర్థిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలో రేషన్‌లో సన్న బియ్యం పంపిణీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది.

ప్రకృతిని కాపాడుదాం

చేయి చేయి కలిపి చెట్లను పెంచాలే
అడవుల్ని పెంచాలే
జంతువులనుంచాలే
నీళ్లన్నీ ఇంకాలే
బావులను పెంచాలే

చెరువులను చెరపవద్దు
చేపలను పెంచాలే
నదులలోకి చెడులొద్దు
పిట్టలూ ఎగరాలే
చెట్ల పైనుండాలే

ప్రకృతిని కాపాడాలే
పక్షులకు ప్రాణం పోయాలే
చప్పుళ్లు తగ్గాలే
శాంతింత పెరగాలే
పొగలన్నీ పోవాలే
సెగలన్నీ తగ్గాలే

మంచి గాలి రావాలే
రోగాలన్నీ పోవాలే
జీవులన్నీ ఉండాలే
జగమంతా మెరువాలే
ఆనందం పొంగాలే
సంతోషం నిండాలే

దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేటజిల్లా
చరవాణి : 9963701294

అరచేతిలో ప్రపంచం

రాత్రనక పగలనక
సమయం చిక్కితే చాలు
సెల్లు తోనే జీవితం
చుట్టూ ఎవరున్నా పట్టించుకోం
ఎవరు పిలిచినా వినిపించుకొం
అదే మా నైజం
సెల్లే మాకు కాలక్షేపం
ఏది కావాలన్న నిమిషాలలో ప్రత్యక్షం
విశ్వానంతా క్షణంలో చుట్టేస్తాం
నచ్చిన వస్తువును కాళ్ళ దగ్గరకు రప్పించుకుంటాం
సెల్లు లేకపోతే గడవదు జీవితం
దానికే మా సమయం అంకితం
ప్రతిదీ అరచేతిలో పట్టేస్తాం
క్షణాలలో విశ్వాన్ని చూసోస్తాం
వార్తలన్నీ వినిపిస్తాం
సెల్లు తోనే మేము మమైకం
సెల్లు పక్షనా ఉంటాం మేం
సెల్లు కే మేము ఓటేస్తాం

రచన : కనుమ ఎల్లారెడ్డి,
అమెరికా, 93915 23027.

7
శనివారం,
07.12.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

ఓటీటీలోకి కంగావా

ఓలుక్కేయండి మరీ..!

సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. డిసెంబరు 8న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్టర్‌ను పంచుకుంది. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. విశాపటానీ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీదేవోల్ విలన్‌గా కనిపించారు. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనుల్ని చేసి, అందుకుగానూ వాళ్ల నుంచి డబ్బు తీసుకుంటూ కాలం గడుపుతుంటాడు. ఏంజెలా (దిశా పటానీ)దీ ఇదే పని. ఒకప్పుడు వీరిద్దరూ ప్రేమికులే. ఆ తర్వాత విడిపోయి ఎవరి దారులు వాళ్లు చూసుకుంటారు. ఫ్రాన్సిస్, తన స్నేహితుడు (యోగిబాబు)తో కలిసి ఓ బౌంటీ హంటింగ్ పనిపై ఉన్నప్పుడే జీటా అనే బాలుడిని కలుసుకుంటారు. ఫ్రాన్సిస్, జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబంధం ఉన్న భావన కలుగుతుంది. ఆ తర్వాత ఆ బాలుడి ప్రాణానికి ప్రమాదం ఉందని అర్థమవుతుంది. మరి జీటాని కాపాడటానికి ఫ్రాన్సిస్ ఎలాంటి సాహసాలు చేశాడు. ఈ జీటాని వెంటాడుతున్నది ఎవరు? ఫ్రాన్సిస్, జీటా, 1070 సంవత్సరాల నాటి ప్రణవకోన యువరాజు కంగువా (సూర్య)కి మధ్య సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమాపై ఓ లుక్కేయాల్సిందే!

షారుఖ్‌ఖాన్ రికార్డు బద్దలుకొట్టిన అల్లుఅర్జున్

అల్లు అర్జున్ -సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజ్‌ైన్ అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్ట్రీనింగ్ అవుతోంది. ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్ఆర్ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్ సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్ డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్టగా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ లెక్కన పుష్ప 2 బాక్సాఫీస్ రికార్డుల మోత ఖాయమని పుష్పరాజ్ చెప్పకనే చెబుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

పుష్ప-2 నడుస్తున్న సమయంలో పరుగులు తీసిన ప్రేక్షకులు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో నడుస్తుంది. ఇక నార్త్ సౌత్ అని తేడ లేకుండా అన్ని థియేటర్లలో హౌజ్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ముంబై బాంద్రాలోని గెలాక్సీ థియేటర్ లో పెప్పర్ స్ప్రే కలకలం రేపింది. సినిమా సెకండ్ ఆఫ్‌కి ముందు.. గుర్తు తెలియని వ్యక్తి థియేటర్లో పెప్పర్ స్ప్రే చేశాడు. దీంతో అక్కడ ఉన్న ప్రేక్షకులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతూ.. కొంతమంది దగ్గుతూ థియేటర్ బయటికి పరుగులు తీశారు. దీంతో థియేటర్ యాజమాన్యం పెప్పర్ స్ప్రే ఘాటును తొలగించే ప్రయత్నం చేయడంతో పాటు 30 నిమిషాల వరకు సినిమా ప్రదర్శనను నిలిపివేసింది. అనంతరం మళ్లీ ప్రదర్శించింది. ఈ ఘటనపై థియేటర్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనుమానం ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం.

హెబ్బా పటేల్ తాజా ఫోటోలు చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. చీరకట్టుతో హెబ్బా పటేల్ చూపించిన అందాలతో నెట్టింట్లో అగ్గి రాజేసినట్టు అనిపిస్తోంది. హెబ్బా పటేల్ దెబ్బకు కుర్రాళ్లకి కునుకు లేకుండా పోయేలా ఉంది.

రూమర్స్‌కు చెక్ పెట్టిన ఐశ్వర్య, అభిషేక్

ఒకే ప్రేమ్‌లో ఇద్దరు

బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు. తాజాగా ఈ రూమర్స్‌కు చెక్ పెడుతూ ఐశ్వర్య అభిషేక్ జంట ఒకే ఫ్రేమ్‌లో దర్శనమిచ్చారు. వీరిద్దరూ కలిసి తాజాగా ఓ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లు ధరించి ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఐశ్వర్య తల్లి బృంద్య, అను రంజన్‌తో కలిసి ఈ స్టార్ జంట సెల్ఫీలు దిగారు. ఇందుకు సంబంధించిన ఫొటో లు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ జంట విడాకులు తీసుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనై ఐష్ నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసి నట్లయ్యింది. అలాగే, ఒక్కగానొక్క కూతురు ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉన్నాడు. దీంతో ఈ జంట త్వరలో విడాకులు తీసుకోవడం ఖాయం అని అందరూ భావించారు. ఇంతలోనే ఇద్దరూ ఓ కార్యక్రమానికి హాజరై ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు.

ఇక బెన్‌ఫిట్స్‌షోలు ఉండవు : మంత్రి కోమటరెడ్డి

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో బుధవారం రాత్రి పుష్ప 2 బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) గాయాలపాలై నిమ్స్?హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ టీం, థియేటర్ యాజమాన్యంపై కేసు కూడా నమోదు చేశారు పోలీసులు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఇక కొత్తగా విడుదలయ్యే సినిమాలకు బెన్‌ఫిట్ షోలకు అనుమతించమని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇకపై తెలంగాణలో ఉదయం 7 గంటలకే తొలి షో ఉండే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో సంక్రాంతి సీజన్‌లో విడుదల సినిమాలపై ప్రభావం పడే అవకాశం బాగానే ఉంది. సంధ్య థియేటర్ మూసివేతకు సిఫార్సు.. సంధ్య థియేటర్ ఘటనపై ఇప్పటికే డీసీపీ మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ మూసివేతకు సిఫార్సు చేశాం. టిక్కెట్స్ తనిఖీల కోసం ప్రేక్షకులను ఒక్కసారిగా అనుమతించారు. థియేటర్ లోపల తొక్కిసలాటతో ఊపిరాడక అవస్థలు పడ్డారు. థియేటర్‌లో రేవతి, ఆమె కుమారుడు స్పృహ కోల్పోయారు. రేవతి చనిపోయినట్టుగా వైద్యులు నిర్ధారించారని చెప్పారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు అల్లు అర్జున్, సెక్యూరిటీ సిబ్బందిపై కేసులు నమోదు చేశాం. ముందస్తు చర్యల్లో భాగంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశాం.అల్లు అర్జున్ వస్తున్న విషయం మాకు చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం టిక్కెట్స్ అమ్మకాలు, తనిఖీలో నిర్లక్ష్యం వహించిందని పేర్కొన్నారు.

అజిత్ స్పీడ్‌కు బ్రేక్ వేసిన హాలీవుడ్

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరక్కుతున్న సినిమా 'విదాముయార్చి'. 62గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఆరవ్, అర్జున్, రెజీనా, సంజయ్ దత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ రిలీజైన విషయం తెలిసిందే. దీనికి మంచి స్పందన కూడా వచ్చింది. ఇక సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకురావడమే బాకీ అనుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ హాలీవుడ్ నిర్మాణ సంస్థ మేకర్స్ కి షాక్ ఇచ్చింది. ఇంతకీ ఏమైందంటే.. కోలీవుడ్ టాప్ హీరో అజిత్ కుమార్ లేటెస్ట్ ఫిల్మ్ 'విదాముయార్చి' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి వచ్చేందుకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా హాలీవుడ్ మూవీ 'బ్రేక్ డౌన్'కి కాపీ అంటూ ఆ సినిమా ప్రొడ్యూసర్స్ లీగల్ పోరుకు సిద్ధమయ్యారు. దీంతో ఈ సినిమా విడుదలపై సందిగ్ధం ఏర్పడింది. ఒరిజినల్ మేకర్స్ నుండి ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండా లైకా సంస్థ ఈ సినిమాని తెరకెక్కించడంపై పారామౌంట్ నిర్మాణ సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఈ సినిమా టీజర్‌ను గమనిస్తే.. హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరవాలేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో యాక్షన్ బేస్డ్ మూవీగా ఈ సినిమా తెరకెక్కినట్లుగా ఈ టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తూ.. అడ్డువచ్చిన విలన్స్ భరతం పడుతూ.. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి. సంక్రాంతికి మెప్పించే కంటెంట్ ఇందులో ఉందనేది ఈ టీజర్ ఓ క్లారిటీ ఇచ్చేస్తుంది. కోలీవుడ్ మ్యూజికల్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతం ఈ సినిమాకు మెయిన్ హైలెట్ అయ్యేలా అనిపిస్తోంది.

8
శనివారం,
07.12.2024

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

BUSINESS NEWS
బిజినెస్ న్యూస్

వరుస లాభాలకు బ్రేక్

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు మదుపర్లను మెప్పించకపోవడంతో వరుసగా ఐదు రోజుల లాభాలకు బ్రేక్‌పడింది. కీలకమైన రెపోరేటును స్థిరంగా ఉంచిన ఆర్‌బీఐ.. క్యాష్ రిజర్వ్ రేషియోను మాత్రం 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. జీడీపీ వృద్ధి మందగించిన వేళ సీఆర్ఆర్ తగ్గించొచ్చన్న అంచనాకు మదుపర్లు ముందే రావడంతో.. ఆర్‌బీఐ ప్రకటన మార్కెట్‌లో జోష్ నింపలేదు. దీంతో రోజంతా పెద్దగా మెరుపుల్లేకుండానే సూచీలు ఒడుదొడుకుల్లో చలించాయి. సెన్సెక్స్ ఉదయం 81,887.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,765.86) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,506.19 - 81,925.91 మధ్య కదలాడింది. చివరికి 56.74 పాయింట్ల నష్టంతో 81,709.12 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 35.85 పాయింట్ల నష్టంతో 24,672.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.69గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎల్‌అండ్‌టీ, ఐటీసీ ప్రధానంగా లాభపడగా.. అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.62 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స్ ధర 2660 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ఎలక్ట్రిక్ వాహనాల అడాప్షన్‌లో
ఢిల్లీ అగ్రస్థానం

కార్బన్ న్యూట్రాలిటీ, నికర సున్నా ఉద్గారాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం వాహన తయారీ కంపెనీలను కోరుతోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో దేశవ్యాప్తంగా రాజధాని ఢిల్లీ అగ్రస్థానంలో ఉందని ఫిక్కీ-యెస్ బ్యాంక్ నివేదిక తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఢిల్లీ 11.5 శాతం వృద్ధితో ఈవీ వాహనాల వినియోగాన్ని చూసింది. దీని తర్వాత కేరళలో ఈవీల అడాప్షన్ 11.1 శాతం, అస్సాంలో 10 శాతం, కర్ణాటకలో 9.9 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 9.2 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. ఉత్తరప్రదేశ్ ఈవీ విభాగంలో అత్యధికంగా త్రీ-వీలర్ వాహనాలను కలిగి ఉంది. రాష్ట్రంలో మొత్తం ఈవీ అమ్మకాల్లో 80 శాతం త్రీ-వీలర్ ఈవీలే ఉన్నాయి. టూ-వీలర్ విభాగంలో మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, కేరళ రాష్ట్రాల్లో ఎక్కువ విక్రయాలు జరుగుతున్నాయి. మొత్తం ఈవీ టూవీలర్ అమ్మకాల్లో ఈ ఐదు రాష్ట్రాల వాటాయే 60 శాతం ఉంది. ఇందులో అధికంగా 13.5 శాతంతో కేరళ ముందంజలో ఉంది. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు సంబంధించి ఛత్తీస్‌గఢ్ 89.5 శాతంతో ముందుంది. ఢిల్లీలో 82.8 శాతం, అస్సాం 82.5 శాతం, ఉత్తరప్రదేశ్ 82.4 శాతం, పంజాబ్ 81.8 శాతం వద్ద ఉన్నాయి. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాల వినియోగంలో కేరళ 5.4 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, కర్ణాటక 3.7 శాతం, ఢిల్లీ 3 శాతం, ఛత్తీస్‌గఢ్ 2.9 శాతం, మహారాష్ట్ర 2.9 శాతం కలిగి ఉన్నాయి.

జనవరి నుంచి పెరగనున్న
మారుతీ కార్ల ధరలు..!

దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ వాహన ధరలను పెంచనుంది. ఈమేరకు కంపెనీ ఎక్స్ఛేంజీ ఫైలింగ్ వెల్లడించింది. జనవరి 2025 నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. ఈ పెంపు కారు మోడల్, వేరియంట్ ఆధారంగా అత్యధికంగా 4శాతం వరకు ఉండొచ్చని అంచనా. వ్యయాలను నియంత్రించి వినియోగదారులపై భారం తగ్గించడానికి కంపెనీ నిరంతరం ప్రయత్నిస్తోంది. కానీ, కొన్ని భాగాల్లో ధరల పెరుగుదలను మార్కెట్ పైకి బదలాయించక తప్పడం లేదు అని ఫైలింగ్‌లో కంపెనీ వెల్లడించింది. మరోవైపు ప్రధాన పోటీదారు అయిన హ్యుందాయ్ మోటార్స్ కూడా నిన్ననే కార్ల ధరల పెంపును ప్రకటించిన విషయం తెలిసిందే. జనవరి 1 నుంచి తమ వాహన మోడళ్లపై కొంత మొత్తం పెంచుతున్నట్లు వెల్లడించింది. ముడిసరుకులు, ఇతర వ్యయాలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినట్లు పేర్కొంది. ప్రస్తుతం గ్రాండ్ ఐ10 నియోస్ నుంచి అయానిక్ వరకు ఈ సంస్థ వాహనాల ధరల శ్రేణి రూ.5.92 లక్షల నుంచి రూ.46.05 లక్షల వరకు ఉంది. మరోవైపు మహీంద్రా కూడా తన స్కార్పియో ఎన్ మోడల్‌పై వేరియంట్లను బట్టి రూ.25 వేల వరకు ధర పెంచింది. దీంతోపాటు ఎక్స్‌యూవీ 300 రేట్లను కూడా పెంచింది. నిస్సాన్, ఆడి, బీఎండబ్ల్యూ, బెంజ్ సంస్థలు కూడా ఈ బాటలోనే పయనించాయి.

బ్యాంకులకు ఆర్‌బీఐ కీలక సూచన

ముంబయి: సాంకేతిక యుగంలో సైబర్ నేరగాళ్ల బెడద ఎక్కువైపోయింది. అమాయకులే లక్ష్యంగా సొమ్ములు కొల్లగొట్టి మోసాలకు పాల్పడటమే కాదు.. అలా కొట్టేసిన సొమ్మును నకిలీ ఖాతాలకు మళ్లిస్తున్నారు. ఆయా ఖాతాల నుంచి సొమ్మును తమ అవసరాలకు వాడుకుంటున్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యులు, నిరుద్యోగులకు కమీషన్ ఆశ చూపి వారి పేరుతో ఖాతాలు తెరుస్తున్నారు. వీటినే 'మ్యూల్ అకౌంట్లు'గా పిలుస్తారు. ఆయా ఖాతాల్లోకి వెళ్లిన సొమ్మును గుర్తించడం, రికవరీ చేయడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో మ్యూల్ ఖాతాల ఏరివేతే లక్ష్యంగా ఆర్‌బీఐ మ్యూల్ హంటర్.ఏఐను ప్రకటించింది. ఇందులో భాగస్వాములు కావాలని బ్యాంకులకు సూచించింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం ఈ అంశం గురించి ప్రస్తావించారు. సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మును దాచుకోవడానికి మ్యూల్ ఖాతాలను వినియోగిస్తున్నారని చెప్పారు. మ్యూల్ ఖాతాలు సహా వివిధ ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు 'జీరో ఫైనాన్షియల్ ఫ్రాడ్స్' పేరిట ఆర్‌బీఐ హ్యాకథాన్ నిర్వహిస్తోందన్నారు. దీంతో పాటు ఏఐ, మెషిన్ లెర్నింగ్‌తో పనిచేసే మ్యూల్ హంటర్.ఏఐ మోడల్‌ను ఆవిష్కరించినట్లు చెప్పారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తోందన్నారు. ఈ మోడల్ మ్యూల్ ఖాతాలను సమర్థంగా గుర్తించగలదని దాస్ తెలిపారు. రెండు పెద్ద ప్రభుత్వరంగ బ్యాంకులతో కలిసి ప్రయోగాత్మకంగా నిర్వహించిన పరీక్షల్లో సత్ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. మ్యూల్ ఖాతాలకు చెక్ పెట్టేందుకు మిగిలిన బ్యాంకులు కూడా ఇన్నోవేషన్ హబ్‌తో జట్టు కట్టాలని సూచించారు. ఆర్థిక మోసాలను నివారించడానికి బ్యాంకులు, ఇతర భాగస్వామ్యపక్షాలతో కలిసి పలు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బ్యాంకులు కూడా సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడంతో పాటు సైబర్ మోసాల నివారణ, లావాదేవీలపై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.

రైతులకు ఆర్బీఐ శుభవార్త

రైతులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త అందించింది. రైతులు తీసుకునే వ్యవసాయ రుణాల పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతున్నట్లుగా వెల్లడించింది. ఎలాంటి తనఖా లేకుండా రైతులు తీసుకునే వ్యవసాయ రుణాల పరిమితిని రూ.1.6 లక్షల నుంచి రూ.2లక్షలకు పెంచుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఇతర అంశాల ఆధారంగా రుణపరిమితిని సవరించినట్లు చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ ఇవాళ వెల్లడించారు. ఆర్బీఐ వడ్డీ రేట్ల విషయంలోనూ కీలక ప్రకటన చేసింది. ఈసారి కూడా కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచుతున్నట్లు స్పష్టం చేసింది. వరుసగా 11వ సారి కూడా రెపో రేటును 6.5 శాతంగానే ఫిక్స్ చేసింది. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి కూడా వడ్డీరేట్లలో మార్పులు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

బంగారు కడ్డీలకు
హాల్‌మార్కింగ్

బంగారు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడానికి, బంగారం నాణ్యతను నిర్ధారించడానికి.. ఇకనుంచి బంగారు కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయాన్ని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి 'నిధి ఖరే' ఈరోజు(శుక్రవారం) భారత పరిశ్రమల సమాఖ్యతో రత్నాలు, ఆభరణాలపై జరిగిన ఒక సమావేశం సందర్భంగా తెలిపారు. 2021, జూన్ 23న ప్రారంభమైన బంగారు ఆభరణాల తప్పనిసరి హాల్‌మార్కింగ్ విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికి 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్‌ను కలిగి ఉన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలో రత్నాలు, ఆభరణాల రంగానికి సంబంధించిన ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. దీని మార్కెట్ పరిమాణం 2023లో దాదాపు 44 బిలియన్ డాలర్ల(రూ.3.70 లక్షల కోట్ల) నుంచి 2030 నాటికి 134 బిలియన్ డాలర్ల(రూ.11.26 లక్షల కోట్ల)కు చేరుకుంటుందని అంచనా. ఈ రంగంలో భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఎగుమతిదారుగా ఉందని నిధి ఖరే తెలిపారు.

9
శనివారం,
07.12.2024

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

పింక్ బాల్ టెస్ట్‌లో తేలిపోయిన టీమిండియా

- తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు
- విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకున్న నితీష్‌కుమార్ రెడ్డి
- భారీ స్కోరు దిశగా ఆస్ట్రేలియా

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా తొలిరోజు తేలిపోయింది. మొదట బ్యాటింగ్‌లో విఫలమైన భారత్.. ఆ తర్వాత బౌలింగ్ లో కూడా పస చూపలేకపోయింది. దాంతో తొలిరోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 33 ఓవర్లలో వికెట్ నష్టపోయి 86 పరుగులు చేసింది. ప్రస్తుతం మరో 94 పరుగులు వెనుకబడి ఉంది. మార్నస్ లబుషేన్ (67 బంతుల్లో 20 నాటౌట్‌బీ 3 ఫోర్లు), నాథన్ మెక్ స్వీని (97 బంతుల్లో 38 నాటౌట్ 6 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. వీరిద్దరు అజేయమైన రెండో వికెట్ కు 62 పరుగులు జోడించారు. ఉస్మాన్ ఖవాజ (13) వికెట్ ను భారత బౌలర్లు సాధించారు. అంతకుముందు టీమిండియా బ్యాటర్లు తేలిపోయారు. మరోసారి తెలుగు తేజం, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకోవడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేయగలిగింది. నితీష్ కుమార్ రెడ్డితో పాటు కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. విరాట్ కోహ్లీ(7), రోహిత్ శర్మ(3) దారుణంగా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ ఫస్ట్ బాల్‌కే యశస్వి జైస్వాల్ ఎల్బీగా వెనుదిరిగాడు. దాంతో భారత్ పరుగుల ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు. మంచి బంతులను గౌరవించిన ఈ జోడీ చెడ్డవాటిని బౌండరీలకు తరలించింది. 69 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని మిచెల్ స్టార్క్ విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన రాహుల్(37)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన కోహ్లీ(7) కూడా స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే నిలకడగా ఆడుతున్న శుభ్‌మన్ గిల్(31)ను స్కాట్ బోలాండ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో భారత్ 82/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే రోహిత్ శర్మ(3)ను స్కాట్ బోలాండ్.. ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. నిలకడగా ఆడుతున్న రిషభ్ పంత్‌ను కమిన్స్ క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో భారత్ 109 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్ దూకుడుగా ఆడారు. ముఖ్యంగా అశ్విన్.. 100 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేశాడు. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని స్టార్క్ విడదీసాడు. అశ్విన్(22)ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. అదే ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన హర్షిత్ రాణా(0)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రాతో కలిసి నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడాడు. ట్రేడ్ మార్క్ షాట్స్‌తో అలరించాడు. స్విచ్ హిట్, రివర్స్ స్వీప్, కవర్ డ్రైవ్‌లతో బౌండరీలు రాబట్టాడు. బుమ్రాను కమిన్స్ ఔట్ చేయగా.. దూకుడుగా ఆడే క్రమంలో స్టార్క్ బౌలింగ్‌లో నితీష్ క్యాచ్ ఔటయ్యాడు. దాంతో భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరపడింది. పెర్త్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో నితీష్ ఇలానే దూకుడుగా ఆడి భారత్‌కు మెరుగైన స్కోర్ అందించాడు.

ఆసియా కప్ 2024 టోర్నీలో ఫైనల్ చేరిన భారత యువ జట్టు

అండర్ 19 ఆసియా కప్ 2024 టోర్నీ భారత యువ జట్టు ఫైనల్ చేరింది. శ్రీలంక అండర్ 19 జట్టుతో శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత అండర్ 19 జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియా యువ సెన్సేషన్, 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(36 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) మరోసారి విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక బ్యాటర్లలోలాక్విన్ అబే సింఘే(110 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో రాణించగా.. శారుజన్ షణ్ముగనాథన్(78 బంతుల్లో 2 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో చేతన్ శర్మ(3/34) మూడు వికెట్లు తీయగా.. కిరణ్, ఆయుష్ మాత్రే రెండేసి వికెట్లు పడగొట్టారు. యుధజిత్ గుహ, హార్దిక్ రాజ్‌కు చెరో వికెట్ దక్కింది. అనంతరం భారత అండర్ 19 జట్టు 21.4 ఓవర్లలోనే 3 వికెట్లకు 175 పరుగులు చేసి 170 బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(28 బంతుల్లో 7 ఫోర్లతో 34) రాణించాడు. కెప్టెన్ మహమ్మద్ అమాన్(26 బంతుల్లో 2 ఫోర్లతో 25 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. శ్రీలంక బౌలర్లలో విహాస్, విరన్, ప్రవీణ్ తలో వికెట్ తీసారు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి 5 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరిగాడు. యూఏఈతో జరిగిన మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. 46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో అదే జోరు కనబర్చాడు. రాజస్థాన్ రాయల్స్ ఈ చోటా సూరీడుని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా నిలిచాడు. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో బంగ్లాదేశ్ జట్టుతో భారత్ తలపడనుంది. పాకిస్థాన్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో ఆ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

మరోసారి తన బలహీనతను బయటపెట్టిన కోహ్లీ

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(7) తీవ్రంగా నిరాశపరిచాడు. మరోసారి తన బలహీనతను బయటపెట్టిన కోహ్లీ.. స్లిప్‌లో స్టీవ్ స్మిత్‌కు సునాయస క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని వెంటాడి మూల్యం చెల్లించుకున్నాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సెంచరీతో ఆకట్టుకున్న కోహ్లీ..పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. విరాట్ కోహ్లీ ఔటవ్వడంపై టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ ఆడటంలో కోహ్లీ ఇబ్బంది పడుతున్నాడని, ఈ బలహీనతను అధిగమించేందుకు కూడా ప్రయత్నించడం లేదని పేర్కొన్నాడు. ఈ బలహీనత కారణంగానే టెస్ట్‌ల్లో కోహ్లీ యావరేజ్ తగ్గిందని అభిప్రాయపడ్డాడు. 'విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ దిగజారడానికి ప్రధాన కారణం ఒకటి ఉంది. అంతకుముందు 50 ప్లస్ ఉండే అతని యావరేజ్ 48కి పడిపోయింది. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలను ఆడే బలహీనత కోహ్లీని వెంటాడుతోంది. మరీ ముఖ్యంగా.. ఆ బలహీనత నుంచి బయటపడేందుకు కూడా కోహ్లీ ప్రయత్నించకపోవడం అతని మొండితనంలా అనిపిస్తోంది.'అని మంజ్రేకర్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ గణంకాలకు సంబంధించిన పోస్ట్‌లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఏడాది కోహ్లీ ఒక సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా.. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకు ఆలౌటైంది. యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకోవడంతో భారత్ గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు తీసారు. కోహ్లీతో పాటు యశస్వి జైస్వాల్(0), రోహిత్ శర్మ(3) దారుణంగా విఫలమయ్యారు.

చరిత్ర సృష్టించిన మిచెల్ స్టార్క్

అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న డే/నైట్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 44.1 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌటైంది. నితీశ్ కుమార్ రెడ్డి (42, 54 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్. కేఎల్ రాహుల్ (37, 64 బంతుల్లో, 6 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (31, 51 బంతుల్లో, 5 ఫోర్లు), రవిచంద్రన్ అశ్విన్ (22, 22 బంతుల్లో, 3 ఫోర్లు), రిషభ్ పంత్ (21, 35 బంతుల్లో, 2 ఫోర్లు) రాణించారు. మిగిలిన బ్యాటర్లూ ఎవరూ రెండంకెల స్కోరు అందుకోలేకపోయారు. యశస్వీ జైస్వాల్, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా డకౌటయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ (6/48) ఆరు వికెట్లతో విజృంభించాడు. ప్యాట్ కమిన్స్ (2/41), స్కాట్ బొలాండ్ (2/54) చెరో రెండు వికెట్లు తీశారు. అయితే ప్రధాన బ్యాటర్లు వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టిన స్టార్క్ అరుదైన ఘనత సాధించాడు. పింక్ బాల్ టెస్టుల్లో అయిదు వికెట్ల ఘనతను నాలుగు సార్లు సాధించిన ఏకైక బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు.డే/నైట్ టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్‌లో ఏ బౌలర్ రెండు కంటే ఎక్కువ సార్లు అయిదు వికెట్లను సాధించలేకపోయాడు. కానీ స్టార్క్ ఏకంగా నాలుగు సార్లు ఈ ఘనత సాధించాడు. కాగా, భారత్‌పై ఓ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టడం స్టార్క్‌కు ఇదే తొలిసారి. కాగా, స్టార్క్ ఓవరాల్‌గా తన టెస్టు కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. 14.1 ఓవర్లు బౌలింగ్ చేసిన స్టార్క్ 48 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు 2016లో శ్రీలంకపై 50 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టిన రికార్డు తన అత్యుత్తమంగా ఉండేది.

అభిమానులకు రిప్లై ఇవ్వడంలో వార్నర్ ప్రత్యేకం

సోషల్ మీడియాలో తమ అభిమాన క్రికెటర్ నుండి ప్రతిస్పందన కోసం కొన్ని రోజులపాటు నిరీక్షించటం అభిమానులకు కొత్తేమీ కాదు. కానీ, కొంతమంది అభిమానులు తమ తపనను ట్వీట్ల రూపంలో ప్రదర్శించి, వారి లక్ష్యాన్ని సాధిస్తారు. ఇటీవలి ఘటనలో, డేవిడ్ వార్నర్ రిప్లై ఒక భారతీయ అభిమాని కోరికను తీర్చడం అందరినీ ఆకర్షించింది. ఐపీఎల్ 2025 వేలంలో డేవిడ్ వార్నర్ అమ్ముడుపోకపోవడం అభిమానులకు పెద్ద షాక్ ఇచ్చింది. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన వార్నర్, ఐపీఎల్‌లో అద్భుతమైన ఫామ్ కలిగిన ఆటగాడు. కానీ ఈసారి వేలంలో అతనికి ఎవరూ కొనుగోలు చెయ్యకపోవడం అందరికి ఆశ్చర్యం కలిగించింది. అయితే, ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్‌పై అభిమానులు చూపే ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. తన అభిమాన క్రికెటర్ డేవిడ్ వార్నర్ నుండి రిప్లై రావడానికి ప్రయత్నిస్తున్న %జతీ-అఒఇయ%బి45 అనే ట్విట్టర్ వినియోగదారు, వార్నర్‌ను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు: అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ ఓపెనర్లలో ఒకరురిప్లై ఇచ్చే వరకు ట్వీట్ చేస్తూనే ఉంటాను??" అని ప్రకటించారు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ, డేవిడ్ వార్నర్ వెంటనే ప్రతిస్పందిస్తూ, "హాయ్" అంటూ తన అభిమానిని ఆనందపరిచాడు. ఈ సరళమైన స్పందనతో అభిమాని సంతోషంతో చిందులు వేసాడు. వార్నర్ రిప్లై సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు తమ అభిప్రాయాలతో స్పందించి, కామెంట్ల విభాగాన్ని నింపేశారు. కొంతమంది వార్నర్‌ను "అత్యుత్తమ ఓపెనర్"గా కొనియాడగా, మరికొందరు ఐపీఎల్‌లో అతని గైర్హాజరీని చర్చించారు. కొందరు అయితే, "పుష్ప 2లో అల్లు అర్జున్‌తో కలిసి అతిథి పాత్రలో కనిపిస్తాడనే పుకార్లను కూడా ప్రస్తావించారు.ఇదీ తొలిసారి కాదు, డేవిడ్ వార్నర్ ఈ తరహా స్పందనల ద్వారా తన అభిమానుల గుండెల్లో చోటు సంపాదించుకున్నాడు. గతంలో కూడా అతను 23 రోజులపాటు ఎదురు చూసిన ఓ అభిమాని ట్వీట్‌కు స్పందించి, అభిమానుల మన్ననలు పొందాడు. ప్రస్తుతం భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో రెండో టెస్ట్ అడిలైడ్‌లో పింక్-బాల్‌తో జరగనుంది. పింక్ బంతి టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో డేవిడ్ వార్నర్ ఒకరు. 17 ఇన్నింగ్స్‌లో 47.06 సగటుతో 753 పరుగులు చేసిన వార్నర్ ఈ ఫార్మాట్‌లో తన ప్రత్యేకతను నిరూపించాడు.వార్నర్ తన ఆటతీరుతోనే కాకుండా, తన అభిమానులందరికీ ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించడంలో కూడా మాస్టర్. "హాయ్" అన్న చిన్న మాటతోనే ఆయన తమ అభిమాన గుండెల్లో చిరస్మరణీయుడై నిలుస్తాడు.